# బోనాలు అంటేనే తెలంగాణ సంస్కృతి

- దేవాలయాల అభివృద్ధికి 1,290 కోట్లు
- లాల్ దర్వాజా బోనాల ఉత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 20:** బోనాలు అంటే తెలంగాణ సంస్కృతి. ఈ సంస్కృతిని అనాదిగా ఆచరిస్తూ వస్తున్న భక్తులందరికీ శుభాకాంక్షలు. బోనాల ఉత్సవాలను పెద్ద ఎత్తున జరుపుకుంటున్న సంగతి మనకందరికీ తెలిసిందే. గోల్కొండలో మొదలయ్యే ఈ బోనాలు ఉత్సవాలు సికింద్రాబాద్ నుంచి లాల్ దర్వాజాలో వెలసియున్న సింహవాహిని మహంకాళి అమ్మవారి దగ్గర వరకు జరుగుతున్న ఈ ఉత్సవాలను జరుగుతున్నాయి. అత్యంత ప్రశాంతంగా భక్తి ప్రపత్తులతో నగరంలో ఈ ఉత్సవాలు కొనసాగడం ఆనందదాయకం. ఈ రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం 1,290 కోట్ల నిధులను కామన్ గుడ్ ఫండ్ నుంచి విడుదల చేయడం జరిగింది. హైదరాబాద్ మహానగరంలో జరిగేటువంటి బోనాల ఉత్సవాల కోసం





20 కోట్ల రూపాయల నిధులను ప్రత్యేకంగా విడుదల చేయడం జరిగింది. ఎవరికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఉద్యోగులు, సిబ్బంది, అత్యంత జాగరూకతతో వ్యవహరిస్తున్నారు. ఈ బోనాల ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా నిర్వహిస్తోంది నిర్వహిస్తోంది. ఉత్సవాలు అత్యంత ప్రశాంత వాతావరణంలో జరగడానికి సహకరిస్తున్న భక్తులకు సిబ్బందికి ఉద్యోగులకు అభినందనలు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఈరోజు అమ్మవారికి పట్టు వస్త్రములు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలని క్షేమంగా సుభిక్షంగా చూడాలని, ఈ సమాజాన్ని, మీ భక్తులని, విశ్వ మానవాళిని నీ చల్లని చూపులతో చల్లగా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారిని ప్రత్యేకంగా వేడుకోవడం జరిగింది. లాల్ దర్వాజాలో వెలసిన సింహ వాహిని మహంకాళి అమ్మవారి చల్లని చూపులతో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలని రాష్ట్ర ప్రజలందరికీ తరఫున అమ్మవారిని కోరుకోవడం జరిగింది. ఈ ప్రాంతంలోని ఆలయాల అభివృద్ధి కోసం తగిన చర్యలు తీసుకుంటామని గతంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారన్న విషయాన్ని ఉపముఖ్యమంత్రి తెలిపారు. భవిష్యత్తులో మహంకాళి అమ్మవారి ఆలయం చుట్టూ ప్రాంగణాన్ని అభివృద్ధి చేస్తాం.

**అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మంత్రి పొన్నం ప్రభాకర్,ఎంపీ అనిల్ కుమార్ యాదవ్**

మంత్రి పొన్నం ప్రభాకర్ ఆషాఢ మాస బోనాల సందర్భంగా లాల్ దర్వాజ సింహవాహిని అమ్మవారి ఆలయంలో అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది.. గత నెల 26 న గోల్కొండ బోనాలతో ప్రారంభమై ,జూలై 1 బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణం,13 వ తేదీ శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాలు ,ఈరోజు లాల్ దర్వాజ సింహవాహిని అమ్మవారి బోనాలు జరుపుకుంటున్నాం ప్రజలంతా సుఖ సంతోషాలతో,మంచి వర్షాలతో పాడి పంటలతో,ఆయు ఆరోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్న హైదరాబాద్ బోనాల ఏర్పాట్ల లో రెవెన్యూ , జీహెచ్ఎంసీ, పోలీస్ ,దేవాదాయ శాఖ సమన్వయం



చేసుకొని ఎక్కడ ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశాం హైదరాబాద్ ప్రజలు బోనాల పండగకు ఆతిథ్యం ఇచ్చారు.. అమ్మవారి కటాక్షం ,లక్ష్మి కటాక్షం ,విద్యా కటాక్షం ఉండేలా అమ్మవారి ఆశీర్వాదం ఉండాలి. అమ్మవారి బోనాల సందర్భంగా శుభాకాంక్షలు అని పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం

**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి జూలై 20:** తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్ మహానగరంలో వరుసగా నాలుగో రోజు వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అంబర్‌పేట్, తార్నాక, ఉప్పల్, హబ్సిగూడ, మలక్ పేట, చాదర్‌ఘాట్, సైదాబాద్, సంతోష్ నగర్, హిమాయత్ నగర్, నల్లకుంటతోపాటు బషీర్‌బాగ్‌లో భారీ వర్షం కురుస్తుంది. బంగాళాఖాతంలో ఉపరితల ద్రోణి అవరించి ఉంది. దీంతో జులై 24వ తేదీన ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుంది. ఆ క్రమంలో రెండు రోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తాయని వాతావారణ శాఖ వెల్లడించింది. అలాగే తెలంగాణలో పలు జిల్లాల్లో భారీ వర్షం కురవనుందని సూచించింది. అందులోభాగంగా హైదరాబాద్ సహా 10 జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. అలాగే మరో 15 జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను వాతావరణ శాఖ జారీ చేసింది. మరోవైపు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. మరోవైపు శనివారం భాగ్యనగరంలో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం సూచించింది. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసింది. మరోవైపు హైదరాబాద్‌లో భారీ వర్షాలపై సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులతో చర్చిస్తూ.. కీలక సూచనలు చేస్తున్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు రావాలని ప్రజలకు ఆయన సూచించారు. ఇంకోవైపు జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్, హైడ్రా కమిషనర్, పోలీస్ కమిషనర్, వాటర్‌వర్క్స్‌తోపాటు ఇతర అధికారులను అప్రమత్తం చేశామని చెప్పారు. భారీ వర్షాలపై ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రజలకు సీఎం సూచించారు.


నవభూమి హైదరాబాద్
21 జులై,2025 సోమవారం పేజీలు:12
www.epaper.navabhoomi.in


# ప్రజలు నుంచి ప్రతిఘటన తప్పదు

- బిఆర్ఎస్ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు- ఎమ్మెల్యే వివేక్‌కు ప్రజలు నుంచి ప్రతిఘటన తప్పదు
- మైనంపల్లి హనుమంత్ రావును విమర్శించే స్థాయి, ఎమ్మెల్సీ ఎమ్మెల్యేకు లేదు
- తెలంగాణ ఉద్యమం సమయంలో వేల కోట్ల ఎలా వచ్చాయో సమాధానం చెప్పాలి
- చెరువులు- కుంటలు కబ్జాలు- ప్రభుత్వ స్థలాలు కబ్జాచేసి వేలకోట్ల రూపాయలు సంపాదించి ధోనీ బృందంతో ఊగిపోతున్నారు
- విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్సీ ఎమ్మెల్యేపై నిప్పులు చెరిగిన కాంగ్రెస్ నాయకులు



**కుత్బుల్లాపూర్ - జూలై 20:(నవభూమి ప్రతినిధి)** సిఎం రేవంత్ రెడ్డిమాజీ ఎమ్మెల్యే మల్కాగిరి నియోజకవర్గ ఇంచార్జి మైనంపల్లి హనుమంత్ రావుపై చేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ చేసిన అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తూ ఈ రోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, జిహెచ్ఎంసి .డివిజన్ అధ్యక్షులు, కార్పొరేషన్ మున్సిపాలిటీ అధ్యక్షులు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం చేస్తున్న అభివృధి పనుల వల్ల ఓర్వలేక లేని పోనీ ఆరోపణలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులకు త్వరలోనే ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజులు తొందర్లోనే వస్తాయనీ హెచ్చరించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఎమ్.ఎల్.సి శంబీపూర్ రాజు మైనంపల్లి హనుమంత్ రావుని అయన మోచేతి నీళ్లు తగిన మీరు ఆయనని అనేంత స్థాయి మీకు లేదు తెలంగాణ ఉద్యమం చేసినపుడు మీ స్థాయి మరి ఎప్పుడు మీ వేల కోట్ల ఎలా సంపాదించారు. అలాగే తెలంగాణ ఉద్యమ నాయకులకు మీరు చేసింది శూన్యం పదేళ్లు అధికారాన్ని అనుభవించి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి,వ్యక్తిగతంగాచెరువులు,కుంటలు,ప్రభుత్వ స్థలాలు కబ్జాలు చేసి కోట్ల రూపాయలు దండుకుని నేడు ధనబలంతో ఊగిపోతూ కాంగ్రెస్ నాయకుల పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సమాధానం కూడా అదే రీతిలో కాంగ్రెస్ కార్యకర్తలు కూడాసమాధానం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రావణ్ కుమార్ ముదిరాజ్, ఆల్ ఇండియా దళిత సేన అధ్యక్షులు డా . అవిజె జేమ్స్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జిహెచ్ఎంసి అధ్యక్షులు బేకు శ్రీనివాస్,సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, ఎండి జాకీర్ , పెరికె శివ, సంతోష్ కుమార్ ముదిరాజ్, ఎండి లాయక్ పాల్గొన్నారు.



# బోడుప్పల్, దేవేందర్ నగర్ ఫేజ్-2 అధ్యక్షుడిగా చిన్నం గణేష్ ఎన్నిక

## ప్రత్యక్ష ఎన్నికల్లో అత్యధిక మెజారిటితో గెలుపు



**మేడిపల్లి, నవభూమి, జూలై 20-** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13 వ డివిజన్ దేవేందర్ నగర్ ఫేజ్- 2 కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా చిన్నం గణేష్ విజయం సాధించారు. అదివారం కాలనీ అసోసియేషన్ ఎన్నికలు స్థానిక రేణుకా ఎల్లమ్మ ఆలయంలో నిర్వహించారు. అధ్యక్ష పదవికి ఇద్దరు అభ్యర్థులు పోటి పడగా చిన్నం గణేష్ తన సమీప ప్రత్యర్థి భగవంత్ పై 184 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఎన్నికల అధికారులుగా బైరుగొండ మల్లేష్, సత్తయ్య, చల్లా నరసింహలు, రవి, సుధాకర్ లు వ్యవహరించారు. అధ్యక్షుడిగా గెలిచిన చిన్నం గణేష్ మాట్లాడుతూ కాలనీ అధ్యక్షుడిగా తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాలనీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు

# వైఎస్ఆర్ కాలనీలో ఘనంగా బోనాల వేడుకలు, మొక్కులు తీర్చుకున్న భక్తులు





**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి -** ఆషాడమాసం బోనాల పండుగ సందర్భంగా బొల్లారం మున్సిపల్ పరిధిలోని వైఎస్ఆర్ కాలనిలో గల చిత్తరమ్మ దేవాలయంలో ఆదివారం ఘనంగా బోనాల పండుగ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు చిత్తరమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోలాన్ రవీందర్ రెడ్డి, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అధ్యాపకుల పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**గార్ల, నవభూమి, జులై 20:** గార్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టుల భర్తీకి అర్హులైన నిరుద్యోగ యువత నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డి. రాజు ఆదివారం తెలిపారు. తెలుగు, ఇంగ్లీష్, కంప్యూటర్ సైన్స్ పాఠ్యాంశాలను బోధించేందుకు నీట్, ఎస్ ఎల్ ఈ టి, పిహెచ్ డి పూర్తి చేసిన అభ్యర్థులు పూర్తి బయోడేటా ను ఈనెల 23 వ తేదీ లోగా దరఖాస్తులను స్థానిక డిగ్రీ కళాశాలలో అందించాలని కోరారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్ ఎన్ ఆర్ డిగ్రీ కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేస్తామని ఆయన తెలిపారు.

# శేరిలింగంపల్లిలో వైభవంగా బోనాల ఉత్సవాలు

## ■ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూలై 20:** తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగ సందర్భంగా నియోజకవర్గం పరిధిలోని అమ్మవారి ఆలయాల్లో జరిగిన ఉత్సవాల్లో పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని తారానగర్ లో గల శ్రీ తుల్జా భవాని అమ్మవారి దేవస్థానంలో జరిగిన బోనాల ఉత్సవాల్లో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. చందానగర్ డివిజన్ పరిధిలోని గౌతమి నగర్ లో గల శ్రీ మహాశక్తి లలితా పోచమ్మ దేవాలయంలో జరిగిన బోనాల ఉత్సవాల్లో ఆలయ ట్రస్టీ గుర్రపు రవీందర్ రావు, శ్రీకాంత్, కట్ల శేఖర్ రెడ్డి, ఇతర నాయకులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని గంగారంలో గల శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీలోని దేవాలయంలో జరిగిన బోనాల ఉత్సవాల్లో పిఏసి చైర్మన్ గాంధీ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు నాయకులు లక్ష్మారెడ్డి, దామోదర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ నగర్ లో గల శ్రీ రేణుక ఎల్లమ్మ, పోచమ్మ అమ్మవారి దేవాలయంలో జరిగిన బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్యే గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుపుకునేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నానని అన్నారు. బోనాల సందర్భంగా ప్రతి గుడి వద్ద అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేశామని పిఏసి చైర్మన్ గాంధీ చెప్పారు. ఎమ్మెల్యే వెంట సీనియర్ నాయకులు గణేష్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఎంవి ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు, ఆయా కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, నాయకులు, మహిళలు, భక్తులు, పాల్గొన్నారు.









# అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

## ■ బోనాల ఉత్సవాలో పాల్గొన్న రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్ - జూలై 20:(నవభూమి ప్రతినిధి)** సీనియర్ నాయకులు కోలన్ గోపాల్‌రెడ్డి,నిజాంపేట్ గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు,నాయకులతో కలసి నిజాంపేట్ గ్రామంలో గల కనకదుర్గ అమ్మవారు,పోచమ్మ,చెర్ల ఎల్లమ్మ తల్లి,నల్లపోచమ్మ,మైసమ్మఆలయం,ఎల్లమ్మ తల్లి ఆలయం,మంద పోచమ్మ గుడి వంటి పలు అమ్మవార్ల ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలు ఎల్లపుడూ సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించడం జరిగించింది. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ గ్రామ పెద్దలు కోలన్ లీడర్ నరసింహ రెడ్డి,శెనిగల సాయిలు యాదవ్,మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి,సీనియర్ నాయకులు నాగరాజ్ యాదవ్,రాజమోహన్ రెడ్డి, బైండ్ల నగేష్,సుబ్బారెడ్డి,సుదర్శన్ రెడ్డి,యువ నాయకులు తలారి సాయి ముదిరాజ్,కోలన్ రిషికేశ్ రెడ్డి,12వ డివిజన్ సీనియర్ నాయకులు, ఆయా అమ్మవారి ఆలయాల కమిటీ సభ్యులు,ఇతర ముఖ్యులు తదితరులుపాల్గొన్నారు. ఆషాడ మాసం బోనాల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో షాపూర్ నగర్‌లో అమ్మవారిని దర్శించుకున్న బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సాయినాథ్, గుండు విజయ్, మంజు నాథ్,ఆలయ కమిటీ సభ్యులు తదితర బిజెపి నాయకులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఆషాడ మాసం బోనాల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో షాపూర్ నగర్ లో అమ్మవారిని దర్శించుకున్న బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సాయినాథ్, గుండు విజయ్, మంజునాథ్,ఆలయ కమిటీ సభ్యులు తదితర బిజెపి నాయకులు బోనాల పండుగా సందర్బంగా చింతల్ డివిజన్ లో గల దుర్గయ్య నగర్,దోబీగాట్,భగత్ సింగ్ నగర్, ఎన్న ఎల్లబిర్,పద్మశాలి బస్తీ,శ్రీనివాస్ నగర్,వివేకానంద్ నగర్,వల్లభాయ్ పటేల్ నగర్‌లలో డివిజన్ నాయకులతో కలిసి అమ్మవారి ఆలయాలను దర్శించుకున్న మహ్మద్ రఫీ.









# అమ్మవారి ఆలయాలను దర్శించుకున్న మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి




**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి-** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో బోనాల పండుగను మున్సిపల్ వాసులు ఘనంగా జరుపుకున్నారు. మున్సిపాలిటీలోని పోచమ్మ బస్తీ, పాత బస్తీ, వైయస్సార్ కాలనీ మరియు ఐడిఏ కాలనీలలో పోచమ్మ, చిత్తారమ్మ, పెద్దమ్మ, నల్ల పోచమ్మ ఆలయాల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ దేవతలను పూజించుకోవడం తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అన్నారు. కోరిన కోరికలను తీర్చే అమ్మవార్లకు భక్తులు బోనాలతో మొక్కులు సమర్పించడం బోనాల పండుగ ప్రత్యేకత అన్నారు. ఈ సందర్భంగా స్థానికులు మాజీ కౌన్సిలర్ను ఘనంగా సన్మానించారు. పోతరాజుల విన్యాసాలు శివసత్తుల వృత్యాలతో డిజె స్టెప్పులతో యువకులు పలహారం తొట్టెల బండ్లను ఊరేగింపు నిర్వహిస్తూ అమ్మవారికి నీరాజనాలు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, యువకులు, మహిళలు, భక్తులు, సిద్ధి వినాయక కమిటీ సభ్యులు, ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారం గ్రామంలో బోనాల జాతరకు పోటెత్తిన భక్తులు

### ముఖ్య అతిథిగా హాజరైన జనంపల్లి పురంధర్ రెడ్డి





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 20:** ప్రగతి ధర్మారం, రామాయంపేట మండలంలోని ధర్మారం గ్రామంలో పోచమ్మ తల్లి దేవాలయంలో బోనాల జాతర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల భాగస్వామ్యంతో, వెంటపర్తి లక్ష్మీనరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆచార సంప్రదాయాలకు అనుగుణంగా అమ్మవారికి బోనాలు సమర్పించారు. జాతర ప్రత్యేక ఆకర్షణగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పోచమ్మ తల్లి ఆశీస్సులతో తెలంగాణ ప్రజానికానికి, గ్రామ ప్రజలకు, అలాగే లక్ష్మీనరసింహారెడ్డి కుటుంబానికి సద్భాగ్యం, ఆయురారోగ్యం కలగాలని కోరుకుంటున్నానన్నారు. రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా పడాలి, పంటలు బాగా పండాలి, ప్రజలు అష్టైశ్వర్యాలతో ఉండాలన్నది తన ఆకాంక్ష అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు లక్ష్మీనరసింహారెడ్డి, రామకృష్ణ వెల్ఫేర్ కమిటీ సభ్యులు జి. ప్రసాద్, శ్రీధర్, సూర్యనారాయణ, కేవీ రావు, లక్ష్మణ్, రవికుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. జాతర విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన గ్రామ కమిటీ సభ్యులు, మిత్రులు, ప్రజానీకానికి పేరుపేరునా పురంధర్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు

# బోనాల పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్,ఆలయాల్లో ప్రత్యేక పూజలు

**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి** ఆషాడమాసం బోనాల పండుగను పురస్కరించుకొని ఆదివారం అమీన్ పూర్ మున్సిపల్ పరిధి లోని ఆయా కాలనీలలో గల అమ్మ వారి దేవాలయాలను పఠాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. అనంతరం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అమ్మ వారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం తరపున అన్ని దేవాలయాల వద్ద బోనాల పండగ ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వివేకానంద నగర్‌లో ఘనంగా బోనాల వేడుకలు

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, రంగారావులు



**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 20:** తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా భావించే బోనాల పండుగను పురస్కరించుకుని, శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని పలు



కాలనీలలో ఉన్న శ్రీ అమ్మవారి ఆలయాల్లో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. ప్రజలందరూ ఆయురారోగ్యంతో, సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆమె తెలిపారు. ఈ వేడుకల్లో డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు, మాచర్ల భద్రయ్య, జగదీష్ గౌడ్, రవీందర్, నరహరి, ప్రవీణ్, బాబురావు, మధు, బాబు, మాధవి రెడ్డి, వివిధ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కేపీహెచ్‌బీలో ఒకని అదృశ్యం

- భార్య కామేశ్వరి పోలీసులకు ఫిర్యాదు
- ఆన్‌లైన్ ట్రేడింగ్ వ్యసనమే కారణమా?

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 20:** కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు (కేపీహెచ్‌బీ) పరిధిలోని మైత్రి నివాస్, రోడ్ నంబర్ 2లో నివసించే కే. నాగార్జున రెడ్డి (35) అనే ప్రైవేట్ ఉద్యోగి అదృశ్యమయ్యాడు. ఆన్‌లైన్ ట్రేడింగ్‌కు బానిసై, డబ్బు పోగొట్టుకున్నాడని, ఈ క్రమంలోనే ఇంటి నుంచి వెళ్లిపోయాడని భార్య టీ. కామేశ్వరి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...గత మూడు సంవత్సరాలుగా కేపీహెచ్‌బీలోని మైత్రి నివాస్‌లో కామేశ్వరి తన కుటుంబంతో నివసిస్తున్నారు. కొంతకాలంగా ఆమె భర్త నాగార్జున రెడ్డి ఆన్‌లైన్ ట్రేడింగ్ చేస్తూ దానికి బానిసయ్యాడు.

ఈ క్రమంలో భారీగా డబ్బులు నష్టపోవడంతో ఇంటి విషయాలను పట్టించుకోకుండా, డబ్బు విషయంలో తరచుగా భార్యతో గొడవపడేవాడు. జూలై 5, 2025న మధ్యాహ్నం 1 గంటకు నాగార్జున రెడ్డి డ్యూటీకి వెళు



తున్నానని చెప్పి ఇంటి నుంచి బయలుదేరి వెళ్లాడు. అదే రోజు రాత్రి ఆమెకు నేను వెళ్ళిపోతున్నాను, మీ బ్రతుకు మీ బ్రతకండి, నా బ్రతుకు నేను చూసుకుంటానని మెసేజ్ పంపాడు. అప్పటి నుంచి అతని మొబైల్ నంబర్లు 9133460550, 7013048746 స్విచ్ఛాఫ్ వస్తున్నాయి. కొన్నిసార్లు రింగ్ అవుతున్నా స్పందించడం లేదని కామేశ్వరి తెలిపారు. గతంలో కూడా నాగార్జున రెడ్డి 20 రోజులు ఇంటి నుంచి వెళ్లిపోయి తిరిగి వచ్చాడని, అప్పుల కారణంగానే ఇప్పుడు కూడా వెళ్లిపోయి ఉండవచ్చని ఆమె అనుమానం వ్యక్తం చేశారు. ఈ మేరకు టీ. కామేశ్వరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసును హెడ్ కానిస్టేబుల్ శ్రీ కే. బాబూ రావు దర్యాప్తు చేస్తున్నారు.

# బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ -నవభూమి:** ఆషాడ బోనాల ఉత్సవాలలో భాగంగా నేడు ఉప్పల్ నియోజకవర్గం కాప్రా డివిజన్, ఏఎస్ రావు నగర్ డివిజన్ లోని న్యూ శ్రీనివాస్ నగర్ పోచమ్మ దేవాలయం, కాప్రా ఎల్లారెడ్డి గూడ,సాయిరాం కాలనీ పోచమ్మ దేవాలయలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గోన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి,ఈకార్యక్రమంలో కార్పొరేటర్ శివమణి స్వర్ణరాజ్,అంజి రెడ్డి,డివిజన్ అధ్యక్షులు నాగ శేషు,ఏఎస్ రావు నగర్ అధ్యక్షులు కాశెట్టి ప్రసాద్, నాగరాజు,పాకాల రాజు, అల్లూరయ్య,నరసింహ,విఠల్ నాయక్,లింగం,సుంకు శ్రీకాంత్ రెడ్డ,భూపాల్ రెడ్డి,అజీజ్,నర్సింహ,పూర్ణ యాదవ్,రాకేష్ యాదవ్, తోటకూర.శ్రీకాంత్,సత్యనారాయణ,డివిజన్ కాంగ్రెస్ కమిటీ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.



# బోనాల పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్,ఆలయాల్లో ప్రత్యేక పూజలు



**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి:** ఆషాడమాసం బోనాల పండుగను పురస్కరించుకొని ఆదివారం అమీన్ పూర్ మున్సిపల్ పరిధి లోని ఆయా కాలనీలలో గల అమ్మ వారి దేవాలయాలను పఠాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. అనంతరం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అమ్మ వారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం తరపున అన్ని దేవాలయాల వద్ద బోనాల పండగ ఏర్పాట్లు చేశామని

# చిత్తరమ్మ, కనకదుర్గమ్మ ఆలయాల్లో కార్పొరేటర్ దంపతుల పూజలు





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 20:** ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్‌లో చిత్తరమ్మ తల్లి ఆలయం, కనకదుర్గమ్మ ఆలయాల్లో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాధవరం రోజా దేవి, రంగారావు దంపతులు అమ్మవార్లకు పట్టు వస్త్రాలు, ఒడిబియ్యం సమర్పించి ఆశీస్సులు పొందారు. అనంతరం రోజాదేవి మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, అమ్మవారి కృపతో శాంతి సౌభాగ్యాలు కలుగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా, ఆలయాలను పూలమాలలు, విద్యుత్ దీపాల తో అందంగా అలంకరించారు.

# డ్రంకన్ అండ్ డ్రైవ్‌పై స్పెషల్ డ్రైవ్ - 44 కేసుల నమోదు

**ఖమ్మం క్రైం, నవభూమి, జులై 20 :** ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో శనివారం రాత్రి డ్రంకన్ అండ్ డ్రైవ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 44 కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ సీఐ బెల్లం సత్యనారాయణ తెలిపారు. ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో 6 కార్లు, 2 ఆటోలు, 36 ద్విచక్ర వాహనదారులు మధ్యం సేవించి వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో భారీగా నష్టం రావడంతో

# కేపీహెచ్‌బీలో యువకుడి అదృశ్యం

### ■ పోలీసులకు ఫిర్యాదు చేసిన తండ్రి

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 20:** కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు (కేపీహెచ్‌బీ) పరిధిలోని అల్లాపూర్ సొసైటీ, విజేత హోమ్స్‌లో నివసించే స్వర్ణ సురేష్ చౌదరి (28) అనే యువకుడు అదృశ్యమయ్యాడు. ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో భారీగా డబ్బు కోల్పోవడంతో ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు వాట్సాప్ సందేశం పంపినట్లు తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... స్వర్ణ సురేష్ చౌదరి తండ్రి స్వర్ణ శ్రీనివాసులు, వ్యాపారవేత్త. శ్రీనివాసులు తన కుమారుడి బ్యాంకు ఖాతాలో కొంత మొత్తాన్ని పొదుపు చేసుకున్నారు. అవసరమైనప్పుడు ఆ డబ్బును తీసుకోవచ్చని భావించారు. ఈ క్రమంలో, జూలై 18, 2025న ఒక వ్యక్తికి డబ్బు బదిలీ చేయమని కుమారుడిని శ్రీనివాసులు కోరారు. డబ్బు బదిలీ చేస్తానని చెప్పిన సురేష్ చౌదరి, అదే రోజు ఉదయం 11:30 గంటలకు ఇంటి నుంచి బయలుదేరి వెళ్లిపోయాడు. అప్పటి నుంచి తిరిగి రాలేదు.

సురేష్ చౌదరి ఫోన్ నంబర్ లకు ప్రయత్నించగా, అవి అందుబాటులో లేవని



తండ్రి తెలిపారు. ఆ తర్వాత, తన కుమారుడు వేరొకరికి డబ్బు బదిలీ చేసినట్లు గుర్తించారు. సురేష్ చౌదరి తన స్నేహితులకు వాట్సాప్‌లో పంపిన సందేశంలో, ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో భారీగా డబ్బు పోగొట్టుకున్నానని, ఇంటి వద్ద ముఖం చూపించలేక ఇంటి నుంచి వెళ్లిపోతున్నానని పేర్కొన్నట్లు తెలిసింది.

దీంతో స్వర్ణ శ్రీనివాసులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసును ఏఎస్ఐ శ్రీ బి. ప్రభాకర్ దర్యాప్తు చేస్తున్నారు.

# ఆషాఢ మాసం బోనాల ఉత్సవంలో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్



**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** ఆషాఢ మాస బోనాలను పురస్కరించుకుని రామచంద్రపురం, లక్ష్మి సాయి విడోస్, శ్రీనివాణి నగర్ కాలనిలో బోనాల ఉత్సవాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీ పోచమ్మ తల్లి ఆలయంలో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమాల్లో స్థానిక మహిళలు, భక్తులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక అతిథిగా హాజరై, శ్రీ పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇతర దేవాలయాలను కూడా సందర్శించి అమ్మవార్లకు హారతులు సమర్పించారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఈ బోనాల పండుగ మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిబింబమని. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు ఆరోగ్యంగా, శాంతియుతంగా, సమృద్ధిగా ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో





కాలనీ ప్రజలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మిథున్‌రెడ్డి అరెస్టును ఖండించిన

# వైఎస్ఆర్ సీపీ నాయకులు మల్లు సురేంద్ర రెడ్డి

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 20:** ప్రజా నాయకుడు, వివాద రహిత నేత, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని బనగానపల్లె నియోజకవర్గానికి చెందిన వైయస్సార్ సిపి నాయకులు మల్లు సురేంద్ర రెడ్డి అన్నారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ...ఆయన స్పందించారు. మిథున్ రెడ్డి భవిష్యత్ రాజకీయాల్లో అందరికి మేలు చేకూర్చాలని ఆకాంక్షించే వ్యక్తిగా నిలుస్తారని పేర్కొన్నారు. అలాంటి సేవా దృక్పథం గల నాయకుడిని అక్రమంగా అరెస్ట్ చేయడం బాధాకరం అన్నారు. ఈ అరెస్ట్ పూర్తిగా రాజకీయ ప్రయోజనాల కోసం జరిగిందన్నారు. ప్రజల సమస్యలపై ఎల్లప్పుడూ పోరాడే నాయకుడిని ఇలా నిర్దాక్షిణ్యంగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య పద్ధతులకు భిన్నమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**అక్రమ కేసులకు భయపడే వాళ్లం కాదు:**

ఈ తాటాకు చప్పుళ్ళు, అక్రమ కేసులతో జగన్ అభిమానులు, కార్యకర్తలు భయపడబోరని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి అరెస్టులు తగవని, ఇది ప్రజల మద్దతుతో ఏర్పడిన ప్రభుత్వానికి తగిన పని కాదని తెలిపారు. ప్రజలు మిమ్మల్ని నమ్మి ఓటు వేసింది, సంక్షేమ పథకాలు అమలు చేయమని... కాని అలాంటి సమయంలో ప్రజల దృష్టి మరల్చే రాజకీయాలు



చేయడం సరికాదన్నారు. సంక్షేమ పథకాల అమలులో దృష్టి సారించాలని, తద్వారా అభివృద్ధి దిశగా ముందడుగు వేయాలని కూటమి ప్రభుత్వానికి సూచించారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి అక్రమ అరెస్టులు చేయలేదన్నారు. జగన్ మోహన్ రెడ్డి అలా చేసినట్లయితే ఆనాడు పరిస్థితి వేరేలా ఉండేదని గుర్తు చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవడానికి ప్రయత్నం చేయాలే తప్పా, కక్షపూరిత రాజకీయాలు చేయటం తగదని హితవు పలికారు.

# బోనాల సందర్భంగా చిత్తారమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

**ముఖ్య అతిథులుగా బండి రమేష్, గొట్టుముక్కల వెంకటేశ్వరరావులు**



**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 20:** ఆషాఢ మాసం బోనాల పండుగను పురస్కరించుకొని కూకట్పల్లి నియోజకవర్గంలోని శ్రీ చిత్తారమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, పార్టీ సీనియర్ నేత గొట్టుముక్కల వెంకటేశ్వరరావు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని వారు ఆకాంక్షించారు.

# ఐడిఎ కాలనీలో బషీర్ ఆధ్వర్యంలో బోనాల సంబరాలు



**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి-** బొల్లారం మున్సిపల్ పరిధిలోని కాంగ్రెస్ మైనారిటీ నేత బషీర్ ఆద్వర్యంలో ఐడిఎ కాలనీలో ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు.అమ్మవారికి ఐడిఎ కాలనీ వాసులు అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాల సమర్పించారు.అనంతరం బషీర్ ఆద్వర్యంలో విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, బొల్లారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి. జైపాల్ రెడ్డి, పటాన్ చెరు ఆత్మ కమిటీ డైరెక్టర్ పి.లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్మిక నాయకులు వి. వరప్రసాద్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు,పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు

# ఫలారం బండి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న దుండిగల్ మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

**కుత్బుల్లాపూర్ - జూలై 20:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గ పరిధి దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ మరియు బహదూర్ పల్లి గ్రామాలలో ఆషాఢ మాసం బోనాల సందర్భంగా యూత్ సభ్యుల వారు ఏర్పాటు చేసిన ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న కదుండిగల్ మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించాలని యువతకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యూత్ సభ్యులు, అసోసియేషన్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# అమ్మవారి నుంచి దర్శించుకొని ప్రత్యేక పూజలు

■ **బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ మల్లారెడ్డి**









**కుత్బుల్లాపూర్ - జూలై 20:(నవభూమి ప్రతినిధి)** ఆషాడ మాస బోనాల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో గాజుల రామారం డివిజన్ శ్రీరామ్ నగర్ ఏ లో శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ పోచమ్మ నాగదేవత ఆలయంలో ప్రత్యేక పూజలు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న బిజెపి నాయకులు జిల్లా అధ్యక్షులు డాక్టర్ మల్లారెడ్డి , గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సాయినాథ్, సింగారం మల్లేష్, నరేష్ గౌడ్ లక్ష్మణ్ గౌడ్, సతీష్ గౌడ్, మల్లారెడ్డి, రమణ, మహేష్ ,సిద్ధులు ,బ్రహ్మచారి బాలయ్య, రమేష్ గౌడ్ మంజునాథ్,ఆలయ కమిటీ సభ్యులు బస్తీ వాసులు తదితర బిజెప నాయకులు పాల్గొన్నారు ఆషాడ మాస బోనాల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో గాజుల రామారం డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ మరియు నల్ల పోచమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజ లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న బిజెపి నాయకులు జిల్లా అధ్యక్షులు డాక్టర్ మల్లారెడ్డి గారు, గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి గారులి ఈ కార్యక్రమంలో అంజన్ గౌడ్, నవాబ్ భాయ్, శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సాయినాథ్, చందర్ గౌడ్ మంజునాథ్,ఆలయ కమిటీ సభ్యులు తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు

# సింహపురి కాలనీలో బలిజవాని కుంట చెరువును అభివృద్ధి చేయండి

■ **బలిజవాని కుంట- రాంజీ కుంట నాలాపూడ్చి కాంపౌండ్ వాల్ నిర్మించండి**

■ **సర్వే చేసీకాలనీలో పార్కులు ఏర్పాటు చేయాలి**

■ **మున్సిపల్ - రెవెన్యూ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.. లేని పక్షంలో కార్యాలయాలను ముట్టడిస్తాం**







**కుత్బుల్లాపూర్ - జూలై 20:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ, బౌరంపేట గ్రామం సింహపురి కాలనీ నందు1.80ఎకరాలవిస్తీర్ణంలో ఉన్నబలి జవానికుంట (id:2863) నందు వర్షం/మురికి నీరుకలవడంబలిజవానికుంట నుండి రాంజీ కుంట వారికి తోపోషీట్లో నాలా స్పష్టంగా కనిపిస్తున్న నాలను పూడ్చి కొందరు కాంపౌండ్ వాల్ కట్టుకోవడం వల్ల నీళ్లు వెళ్ళకపోవడం వల్ల ప్రజలు దోమలు భూగర్భ జలాలు కలుషితమవడం చెరువు దగ్గర రోడ్లు డ్రైనేజ్ లైన్ సమస్య గత 4 సంవత్సరాలుగా కాలనీ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడంపై ఈరోజు ఆకుల సతీష్ ఆధ్వర్యంలో సింహపురి కాలనీ ప్రజలతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించడమే కాకుండా సమస్యకు మూల కారణమైన ఇరిగేషన్ నాలాని తక్షణమే పునరుద్ధరించాలని మరియు సర్వేనెంబర్ 450 నందు ప్రభుత్వ భూమి 3.20 ఎకరాల్లో చెరువు విస్తీర్ణం పోను మిగతా ప్రభుత్వ స్థలాన్ని సర్వే చేసి గుర్తించడమే కాకుండా చెరువు ఎఫ్ టి ఎల్ సరిహద్దులను ఏర్పాటు చేయాలని మిగిలిన ప్రభుత్వ స్థలంలో పార్క్ అభివృద్ధి చేయాలని చెరువులో మురికి నీరు కలవకుండా డైవర్షన్ చేసి నాలాలో కలపడం వల్ల భూగర్భ జలాలు కలుషితం కాకపోవడమే కాకుండా దోమల సమస్యను కూడా పరిష్కరించవచ్చని మిగిలిన రోడ్డు డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ మల్కాజిగిరి ఆర్డిఓ ఇరిగేషన్ డి ఈ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది,

స్పందించిన అధికారులు మంగళవారం పూర్తిస్థాయిలో పరిశీలించే సర్వే చేయడమే కాకుండా, నాలాల పునరుద్ధరణ చెరువు అభివృద్ధి, మురుగు నీరు డైవర్షన్ డ్రైనేజీ లైన్ రోడ్ల సమస్యలను పరిష్కరించడం ప్రయత్నిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ అధికారులు ప్రజా ప్రతినిధులు 4సంవత్సరాల నుంచి ప్రజల సమస్యను విన్నవించిన పరిష్కరించలేదని, ఇప్పుడు పరిష్కరించకుంటే అధికారుల కార్యాలయాలు కాలనీ ప్రజలతో కలిసి ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, చందు,అశోక్ రెడ్డి రామ్ కుమార్ శ్రీనివాస్ (ప్రెస్) సత్యనారాయణ రెడ్డి రవీంద్ర, శేషుశ్రీహరి ఇతర కాలనీ ప్రజలు పాల్గొన్నారు

## వైభవంగా విశ్వకర్మల బోనాలు



**పటాన్‌చెరు - నవభూమి ప్రతినిధి-** జిన్నారం మండల కేంద్రంలో బోనాల పండుగను విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం ఉపవాసాలతో మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాల్ని పూజించి ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకుని బోనాలు సమర్పించారు. తొట్టిలో ఊరేగింపును విశ్వకర్మను గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షుడు రామ్మూర్తి చారి. సంఘం సభ్యులు ఆనంద్ చారి, బిక్షపతి చారి, శ్రీధర్ చారి, ఆనంద్, మురళి, వీరేష్, శ్రీనివాస్, గురుమూర్తి, విష్ణుమూర్తి, అశోక్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అమీన్‌పూర్‌లో ఘనంగా ఆషాఢ మాస బోనాలు: పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్



**పటాన్‌చెరు - నవభూమి ప్రతినిధి-** ఆషాఢ మాస బోనాల పండుగను పురస్కరించుకుని అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇక్రిసెట్ కాలనీ, శివ సాయి రామ్ నగర్ కాలనీ, లింగమయ్య కాలనీల్లో భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి బోనాలు సమర్పిస్తూ, గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె ఆలయాన్ని సందర్శించి అమ్మవార్లను దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో కలిసి హారతులు సమర్పించారు. ఈ సందర్భంగా కాట సుధా మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు ప్రతిరూపం. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సంతోషం నిండిన జీవితం కలగాలనీ కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు చేసిన రాధారెడ్డి, రవి శేఖర్ రెడ్డి దంపతులు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 20:** బోనాల పండగ సందర్భముగా పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్ష డైరెక్టర్ పి.రాధా రెడ్డి, డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి దంపతులు వెంగళ్ రావు నగర్ డివిజన్ లోని దేవాలయంలోని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఈవో గుమ్మడిదల సుధాకర్ రాధా రెడ్డి, రవిశేఖర్ రెడ్డి దంపతులకు వేద. మంత్రోచ్ఛరణలతో పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భముగా ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియ జేస్తు అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఆనందముగా ఉండాలని, వర్షాలు బాగా కురిసి తెలంగాణ రాష్ట్రం సుభిక్షముగా మరింత అభివృద్ధి చెందాలని వారు కోరుకున్నామని అన్నారు

# తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బోనాల పండుగ

### ■ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 20:** తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు, సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగను కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. మాసాపేట, కూకట్‌పల్లి, బాలాజీనగర్, అల్లాపూర్, బాలానగర్, ఫతేనగర్, బేగంపేట్ తదితర ప్రాంతాల్లోని శ్రీ చిత్తారమ్మ తల్లి, నల్ల పోచమ్మ, రేణుక ఎల్లమ్మ, ముత్యాలమ్మ దేవాలయాల్లో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ...తెలంగాణలో ఆషాఢ, శ్రావణ మాసాల్లో జరుపుకునే బోనాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబం. బోనమెత్తే ప్రతి ఆడబిడ్డ హిందూ సంస్కృతికి నిజమైన వారసురాలు అన్నారు. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుండటం ప్రశంసనీయమని పేర్కొన్నారు.



బోనాలను అధికారికంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాలయం ఆలయ కమిటీ చైర్మన్ మాధవరం శ్రీనివాసరావు, ఏఎంసి చైర్మన్ పుష్పా రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, తూము వేణు, మహిళా అధ్యక్షురాలు రమాదేవి, రాజు ముదిరాజ్, కంచి మహేందర్, పులిగోలు శ్రీనివాస్, కుక్కల రమేష్ ముదిరాజ్, కృష్ణ రాజ్ పుత్, మధు గౌడ్, మొయినుద్దీన్, గంధం చంద్రశేఖర్, నరసింహ యాదవ్, పులి శివకుమార్ గౌడ్, గాజుల మహేష్ గౌడ్, బండారి నవీన్ గౌడ్, అరుణ్ గౌడ్, నరేష్, సప్పిడి భాస్కర్, ఆకుల నరేందర్, మధు మోహన్, రాజా మల్లయ్య, శేఖర్ గజానంద్, కనకయ్య, సుంకన్న, అనిల్ యాదవ్ బత్తుల, రాము గౌడ్, కుమార్ యాదవ్, భరత్ వంశీ, కలికోట శంకర్, మహేష్, బాలరాజ్, భరత్, మహిళా నేతలు రాధ, కృష్ణవేణి, సాయి భారతి, రవి ముదిరాజ్, పర్వేజ్, రాకేష్, అశోక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లిలో బోనాల పండుగ సంబరాలు

### ■ శుభాకాంక్షలు తెలిపిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 20:** తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అంగరంగ వైభవంగా జరుపుకోవాలని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఆకాంక్షించారు. బోనాల పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని ఆస్బెస్టాస్ కాలనీ, పాపిరెడ్డి నగర్, ప్రగతి నగర్, హనుమాన్ నగర్ కాలనీలలో గల దేవాలయాల్లో జరిగిన బోనాల ఉత్సవాలలో ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, అమ్మవారి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని



వేడుకున్నానని తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వాడవాడలో బోనాల జాతర వేడుకలను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో నియోజకవర్గంలోని ప్రతి గుడికి బోనాల నిధులు మంజూరయ్యేలా కృషి చేశానని వివరించారు. బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని మతాల వారు అంగరంగ వైభవంగా పండుగలు జరుపుకునేలా కృషి చేస్తున్నారని, తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని గాంధీ కొనియాడారు.

బోనాల సందర్భంగా ప్రతి గుడి వద్ద అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేశామన్నారు. పండుగ మంచి ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆకుల సతీష్ టీం



**కుత్బుల్లాపూర్- జూలై 20:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గంలో బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని ఆకుల సతీష్ వారి బృందం ఆధ్వర్యంలో వివిధ కాలనీలలో అమ్మవారి గుడులను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు ఆరోగ్యంగా, సుఖంగా ఉండాలని, రాష్ట్రానికి సమృద్ధి మరియు శాంతి చేకూరాలని అమ్మవారిని ప్రార్థించారు. బోనాలపర్వదినాన్నిపురస్కరించుకొని ఈ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్రంలో వరుస వర్షాలు కురుస్తున్న ఈ



సమయంలో ప్రజల క్షేమం కోసం అమ్మవారిని ప్రార్థించడం మా బాధ్యతగా భావిస్తున్నాం. భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఈ పూజల్లో అనేక కాలనీల ప్రజలు పాల్గొని మాకు మద్దతుగా నిలిచారు అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్‌తో పాటు,నల్ల జై శంకర్ గౌడ్, పులి బలరాం, చందు, లానా, ముఖేష్, మురళి, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. పలువురు మహిళలు, యువత కూడా స్వచ్ఛందంగా పాల్గొని పండుగ వేడుకలను వైభవంగా జరిపారు.

# బోనాల పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసిన ఎర్రబెల్లి సతీష్ రావు





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి,జూలై 20:** బోనాల పండుగను అధికారిక పండుగగా ప్రకటించిన కేసీఆర్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, శేరిలింగంపల్లి నియోజకవర్గం 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పలు అమ్మవారి దేవాలయాల్లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవార్ల ఆశీస్సులు పొందిన అనంతరం ఆయన మాట్లాడుతూ...తెలంగాణ సంప్రదాయాలను, సంస్కృతిని కాపాడడంలో బోనాల పండుగకు ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. ఈ పండుగను అధికారికంగా గుర్తించి రాష్ట్రం నలుమూలలలో భక్తి శ్రద్ధలతో జరుపుకునేలా చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ధన్యవాదాలు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాయి గౌడ్, రాజు, అరవింద్, మున్నీర్, లక్ష్మణ్, బాలు, వెంకట్, శ్రీను, వెంకటేష్, యాదగిరి, సంతోష్, రమేష్ రావు, శ్రీధర్, నాగేశ్వర్ రావు, మల్లేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ వద్దిరాజు బోనాల పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జులై 20:** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆషాఢమాసం బోనాల పండుగ సందర్భంగా అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు.హైదారాబాద్ నారాయణగూడ మహిళా కళాశాల సమీపాన ఉన్న అమ్మ వారి ఆలయాన్ని ఆదివారం ఉదయం ఎంపీ రవిచంద్ర సందర్శించి గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు.అమ్మ వారిని దర్శించుకునేందుకు విచ్చేసిన ఎంపీ రవిచంద్ర, రాష్ట్ర ప్రణాళిక కమిషన్ వైఎస్-చైర్మన్ డాక్టర్ జీ.చిన్నారెడ్డి,డీజీపీ డాక్టర్ జితేందర్ తదితరులకు అనిల్ కుమార్, రాజగోపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డిలు సాదర స్వాగతం పలికారు.రవిచంద్ర, చిన్నారెడ్డి, జితేందర్ తదితర ప్రముఖులు అమ్మ వారికి కొబ్బరికాయలు కొట్టి,తమ తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించి అమ్మ వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.





# విద్యారంగ సమస్యల పరిష్కారానికి 23న చలో సెక్రటేరియట్ పోస్టర్ ఆవిష్కరణ

**కుత్బుల్లాపూర్ - జూలై 20:(నవభూమి ప్రతినిధి)** షాపూర్ నగరలో భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే చలో సెక్రటేరియట్ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది.
ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షు,కార్యదర్శులు ఎం చంద్రకాంత్, బ్యాగరి వెంకటేష్ మాట్లాడుతూ, రాష్ట్రం వ్యాప్తంగా ఉన్న విద్యారంగా సమస్యలను పరిష్కారానికై ఈ నెల 23న చలో సెక్రటేరియట్ ను నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.గత ప్రభుత్వం విద్యార్థి,ప్రజా వ్యతిరేక విధానాలు తీసుకోడం కారణంగా అధికారాన్ని కోల్పోయింది. గత ప్రభుత్వం చేసిన తప్పిదలు లేకుండా చూస్తామని చెప్పి పేద విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు బకాయిలను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తామని,విద్య రంగానికి 15% నిధులు కేటాయిస్తామని,నిరుద్యోగ సమస్య తీరుస్తామని తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనా అందిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చినలి ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 16 నెలలు కావొస్తున్న కూడ ఇప్పటి వరకు పెండింగ్ బకాయిలను విడుదల చేయకపొగ కనీసం విద్య రంగం ఎదురకొంటున్న సమస్యలపై ఒక సమీక్షా నిర్వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరు సరికాదని అన్నారు.ప్రభుత్వ విద్యను ధ్వంసం చేస్తూ, ప్రవేట్, కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ విచ్చలవిడిగా ప్రవేట్ యూనివర్సిటీలకు అనుమతులిస్తూ పేద,మధ్య తరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర చేయడానికి పూనుకుంటుందనీ అన్నారు .ప్రజా పాలనాఅనిమాటల్లోచెపుతూ, ఆచరణలో అప్రజాస్వామ్య పాలనా కొనసాగుతుందన్నారు.ఇచ్చిన ఆరు గ్యారంటీలు గాలికి వదిలేసి ప్రశ్నించే వారిపైన అక్రమకేసులు పెడుతున్నారన్నారు.ఒకవైపు ధనిక రాష్ట్రం అంటూనే మరో వైపు ఖజానా ఖాళీగా ఉందని మాట్లాడుతున్న తీరు చేతగాని తనానికి నిదర్శనమన్నారు. ఈ సంవత్సరం విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు పూర్తి కావస్తున్న ప్రభుత్వ పాఠశాలలో ఇప్పటికీ మౌలిక సదుపాయాలు పాఠ్యపుస్తకాలు దుస్తులు



అందక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మరోవైపు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు పుట్టగొడుగుల్లాగా పుట్టుకు వస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాలను పిలుస్తున్నాయని అన్నారు. కనీసం నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ విద్యార్థుల నుండి లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గుర్తింపు లేకుండా రాష్ట్రంలో అనేక ప్రైవేట్ విద్యా సంస్థలు నడుస్తున్నాయని వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్గమని అన్నారు. తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్, ఇతర బకాయిలు,విద్య రంగంలో ఉన్నా అన్ని ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ, ఫీజు నియంత్రనా చట్టం తీసుకోస్తు, విద్యార్థులందరికి ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని జాతీయ నూతన విద్య విధానాన్ని రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలనీ డిమాండ్ చేస్తూ, యుఎస్ఎఫ్ ఐ లో ర్యంలో ఈ నెల 23న నిర్వహించే చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా నాయకులు సాయి, శివ ఇతర నాయకులు పాల్గొనారు.

# బోనాల పండుగను ఘనంగా జరుపుకోవాలి

## ■ పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 20:** తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అంగరంగ వైభవంగా జరుపుకోవాలని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఆకాంక్షించారు. బోనాల పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. హైదర్‌నగర్ డివిజన్‌లోని శ్రీ జై దుర్గ మైసమ్మ దేవాలయంలో జరిగిన బోనాల ఉత్సవాల్లో ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు మరియు ఉప్పలపాటి శ్రీకాంత్ కూడా ఆయనతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, అమ్మవారి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నానని తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వాడవాడలో బోనాల జాతర వేడుకలను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో నియోజకవర్గంలోని ప్రతి గుడికి బోనాల నిధులు మంజూరయ్యేలా కృషి చేశానని వివరించారు. బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని మతాల వారు అంగరంగ వైభవంగా పండుగలు జరుపుకునేలా కృషి చేస్తున్నారని, తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని గాంధీ కొనియాడారు. బోనాల సందర్భంగా ప్రతి గుడి వద్ద అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేశామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పిస్తూ ప్రశాంత వాతావరణాన్ని అందించామని గాంధీ తెలిపారు. బోనాలు ఎంతో అంగరంగ వైభవంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేశామని, పండుగ మంచి ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# ఎన్‌ఎఫ్‌సీ నగర్‌లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

**మేడ్చల్-జులై 20 (నవభూమి ప్రతినిధి)** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టే బోనాల పండుగ వేడుకలు ఎన్ ఎఫ్ సి నగర్ లో ఆదివారం ఘనంగా జరిగాయి. ఘట్ కేసర్ మున్సిపాలిటీ ఎన్ ఎఫ్ సి నగర్, బొక్కోనిగూడ, చందుపట్ల గూడ గ్రామాలలో గ్రామదేవతలైన చిత్తారమ్మ, పోచమ్మ ఆలయాల వద్ద భక్తులు మహిళలు ప్రత్యేక పూజలు జరిపి బోనాలను సమర్పించారు. శివశత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలతో బోనాలను ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్లి అమ్మవార్లకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు చందుపట్ల అశ్వని వెంకటరెడ్డి, కొమ్మ గోని రమాదేవి మహిపాల్ గౌడ్, బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జంపాల రమేష్, బీఆర్ఎస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, లింగస్వామి, సుధాకర్ రెడ్డి,



లక్ష్మారెడ్డి, ఆల్వ వీరారెడ్డి, స్థానిక నాయకులు వెంకట్ నారాయణ పాల్గన్నారు.

## చిత్తారమ్మ అమ్మవారిని దర్శించుకున్న రవికుమార్ యాదవ్, వంశీ రెడ్డిలు





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 20:** ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్‌లోని శ్రీ చిత్తారమ్మ అమ్మవారి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. అలాగే వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షుడు వంశి రెడ్డి కూడా ఎమ్మెల్యేతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## బోనాల ఉత్సవాలతో పాల్గొన్న మంత్రి తుమ్మల, బండి రమేష్

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 20:** తెలంగాణ రాష్ట్రంలో తొలి పండుగగా భావించే బోనాలు ఆదివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. కూకట్ పల్లి లోని అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి బోరబండ బస్టాండ్ సమీపంలోని అమ్మవారి ఆలయంలో అమ్మవారిని దర్శించి, బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించామన్నారు. బోనాల పండుగ మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి మూసాపేట, కూకట్పల్లి, కేపీహెచ్బీ కాలనీ, ప్రగతి నగర్, యాదవ బస్తీ, ముస్కిపేట్, బాలానగర్ ప్రాంతాల్లోని అమ్మవారి ఆలయాలను సందర్శించారు. జేఎన్‌టీయూ రోడ్ లోని లులుమాల్ సమీపంలోని పోచమ్మ ఆలయంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.





# ఆషాడ మాస బోనాలు పండుగ









**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 20:** ఆషాడ మాస బోనాలు పండుగ సందర్భంగా హైదరాబాద్ పట్టణంలోని , ఉప్పుగూడ మహంకాళి అమ్మవారికి ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు సమర్పించిన తెలంగాణ శాసన మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గుత్తా సుఖేందర్ రెడ్డి కి ఘనంగా స్వాగతం పలికిన ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, అమ్మ వారికి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న గుత్తా సుఖేందర్ రెడ్డి , లిఅనంతరం గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ??తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఆషాడ మాస బోనాల పండుగ శుభాకాంక్షలు. ?రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని , సంతోషంగా ఉండాలి. ఈ సంవత్సరం వర్షాలు సంవృద్ధి పడి, పంటలు బాగా పండలని అమ్మవారిని కోరుకున్నాను. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని ప్రజలకు అందాలి బోనాల పండుగను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఆనందంగా ఉంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి , స్థానిక నేతలు , ఆలయ కమిటీ ఛైర్మన్ మధుసూదన్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు .

# రాహుల్ సిప్లిగంజ్‌కు కోటి రూపాయల నజరానా

■ సీఎం రేవంత్ రెడ్డిను కలిసిన హీరో దుల్కర్ సుల్తాన్





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 20:** సింగర్ రాహుల్ సిప్లిగంజ్ కు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకున్నారు. బోనాల పండగ సందర్భంగా కోటి రూపాయల నగదు పురస్కారాన్ని ప్రభుత్వం ప్రకటించింది. పాతబస్తీ కుర్రోడిగా మొదలైన రాహుల్ ప్రస్థానం ఆర్.ఆర్.ఆర్ సినిమాలో నాటు నాటు పాట ద్వారా అంతర్జాతీయ స్థాయిలో అస్కార్ దాకా వెళ్లింది. సొంత కృషితో ఎదిగిన అతడు తెలంగాణ యువతకు మార్గదర్శకుడు అని ముఖ్యమంత్రి ప్రకటించారు. గత ఎన్నికలకు ముందు జరిగిన ఓ కార్యక్రమంలో కూడా అప్పటి పీసీసీ అధ్యక్షుడి హెూదాలో రాహుల్ సిప్లిగంజ్ కు పది లక్షల ఆర్థిక సాయం ప్రకటిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కోటి రూపాయల నగదు పురస్కారం ఇస్తామని రేవంత్ రెడ్డి చెప్పారు. ఇటీవల గద్దర్ అవార్డుల సందర్భంగా కూడా ప్రత్యేకంగా రాహుల్ సిప్లిగంజ్‌ను ప్రస్తావిస్తూ త్వరలోనే ప్రభుత్వ ప్రకటన ఉంటుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఆమేరకు పాతబస్తీ బోనాల పండగ సందర్భంగా రాహుల్ కు నజరానా ప్రకటించారు. ప్రముఖ హీరో దుల్కార్ సుల్తాన్,నిర్మాత స్వప్నదత్ తదితరులు ముఖ్యమంత్రి రేవంత్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# నేడు రామంతపూర్‌లో ఫలహారపు బండి ఊరేగింపు

■ ముఖ్యఅతిథిగా హాజరుకానున్న సినీ దర్శకులు నిర్మాత త్రినేత్రరావు



**ఉప్పల్ -నవభూమి:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి గడ్డం రవికుమార్ ఆహ్వానం మేరకు రాజు యాదవ్,యాదవ్ సంఘం ప్రతినిధి బొట్టు చిన్న ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం రామంతపూర్ లో నిర్వహిస్తున్న పలారం బండి ఊరేగింపుకు సినీ దర్శకులు మరియు నిర్మాత త్రినేత్రరావు నక్కిని ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పెద్ద ఎత్తున ఊరేగింపుకు ఏర్పాట్లు చేసి ప్రముఖులను ఆహ్వానిస్తున్నారు. అంగరంగ వైభవంగా నిర్వహించే పలహారపు బండి ఊరేగింపులో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

**గార్ల, నవభూమి, జూలై 20:** చట్టానికి ఎవరూ అతీతులు కారని, సంఘానికి, చట్టానికి వ్యతిరేకంగా ఎవరు ఎంతటి వారైనా వ్యవహరిస్తే చట్టపరంగా శిక్ష తప్పదని గార్ల - బయ్యారం సిఐ బి రవి కుమార్ అన్నారు. మండలం పరిధిలోని బుద్ధారం గ్రామంలో ఆదివారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా నిర్వహిస్తున్న గుడుంబా, బెల్ట్ షాపులను తనిఖీ చెయడంతో పాటు రిజిస్ట్రేషన్ లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఏలాంటి సంఘ వ్యతిరేక కార్యకలాపాలు జరుగకుండా ఉండటం తో పాటు ప్రభుత్వం నిషేధించిన గంజాయి, మైనర్ డ్రైవింగ్, మైనర్ బాలిక పెళ్లిలు, ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా సాగేందుకు పార్టీలకు అతీతంగా ప్రజలు సంపూర్ణ సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గార్ల, బయ్యారం ఎస్ఐ లు షేక్ రియాజ్ పాష, తిరుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బోనలు పండుగ సందర్భంగా గవర్నర్ జిష్ను దేవ్ వర్మ శుభాకాంక్షలు






**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 20:** స్టేట్ ఫెస్టివల్ "బోనలు" శుభ సందర్భంగా తెలంగాణ ప్రజలకు నా హృదయపూర్వక కోరికలను నేను విస్తరించాను. సాంప్రదాయ బోనలు పండుగ తెలంగాణ ప్రత్యేకమైన సంస్కృతి, వైవిధ్యభరితమైన జీవనం దైవికంగా యెల్లమ్మ (మహంకలి మాథా), దేవత ప్రకృతి పర్యావరణం ప్రతిబింబం. భారతదేశం తెలంగాణ ప్రజలందరికీ ఆరోగ్యం, శ్రేయస్సు, శాంతి అభివృద్ధిని అందించ డానికి 'బోనలు' ఈ శుభ సందర్భంగా నేను యెల్లమ్మ దేవతను ప్రార్థిస్తున్నాను. తెలంగాణ ప్రజలకు నా శుభాకాంక్షలు శుభాకాంక్షలు తెలియజేస్తున్నప్పుడు. నేను మరోసారి, మహంకలి దేవతను ప్రార్థించండి, ఈ పవిత్రమైన సందర్భం మీద భారతదేశం సాధారణంగా, ముఖ్యంగా తెలంగాణపై ఆమె దైవిక ఆశీర్వాదంతో షవర్ చేయండి. హ్యాపీ బోనలు!

# టీడబ్ల్యూజేఎఫ్‌ను బలోపేతం చేయండి

## రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 20:** జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన (టీడబ్ల్యూజేఎఫ) ను బలోపేతం చేయాలని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. సంఘంలోని బాధ్యులంతా సమిష్టిగా ఎప్పటికప్పుడు జర్నలిస్టులకు అండగా ఉండాలని, సమస్యలపై స్పందించాలని అన్నారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఆయన స్థానిక ఫెడరేషన్ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఫెడరేషన్ సభ్యత్వ నమోదు చేయాలని సూచించారు. స్థానిక జర్నలిస్టుల సమస్యలను ఎప్పటికప్పుడు జిల్లా కమిటీ దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాల్వాయి జానయ్య, గుండగాని జమున, జిల్లా సంయుక్త కార్యదర్శి, నియోజకవర్గం అడ్ హాక్ కమిటీ కన్వీనర్ వంగాల వెంకన్న, సభ్యులు బండి కిరణ్, షేక్ జాని, సీనియర్ జర్నలిస్టు నాంపల్లి శ్రీనివాస్, వెంకటసాయి తదితరులు పాల్గొన్నారు

# సమస్యలపై పోరాటానికి అంబేద్కర్ వాదులు సిద్ధంగా ఉండాలి

## ■ దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్












**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూలై 20 :** సమస్యలపై పోరాటం చేయడానికి అంబేద్కర్ వాదులు సిద్ధంగా ఉండాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్ పిలుపునిచ్చారు . ఆదివారం లోతుకుంటలో 124 వ వారం జ్ఞానమాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు . అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడారు . ప్రజా సమస్యల పైన అంబేద్కర్ వాదులందరూ సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని కోరారు. రాజ్యాంగంలోని హక్కులు అధికారాలను నేటి యువతరానికి తెలియజేయడానికి కృషి చేయాలని చెప్పారు . ప్రతి సమస్యకు రాజ్యాంగం లో పరిష్కారం చూపిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దక్కుతుందని చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ అస శ్రీరాములు, అస శ్రవణ్ కుమార్ లు పాల్గొన్నారు.

**యాప్రాల్ లో 79 వారం జ్ఞానమాల**

యాప్రాల్ అంబేద్కర్ సంఘము ఆధ్వర్యంలో ఆదివారం 79 వ జ్ఞానమాల కార్యక్రమము విజయవంతంగా సాగింది. ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎర్రోళ్ల నర్సింగరావు, రాచ దయానంద్ ,బుర్కా కృష్ణ, ఆలూరి రామచందర్, అధ్యక్షులు మహేష్ కుమార్, ఇంచార్జ్ ట్రెజరర్ ప్రవీణ్ కుమార్, మాజీ ట్రెజరర్ కే బాలయ్య, రాచ రవి, మాల రాజు, ఆలూరి నాగేష ,దుంపల నర్సింగరావు, ఎర్రోళ్ల మహేష్, కుమార్ ,బిక్షపతి, గాలం శ్రీలత , హేమావతి, మరియు కిందిబస్తీ యువ నాయకులు విచ్చేసి జ్ఞానమాల కార్యక్రమం విజయవంతం చేశారు . వారందరికీ సంఘం తరఫున ధన్యవాదములు తెలియజేస్తున్నాము

**కౌకూర్ లో 78 వ వారం జ్ఞానమాల**

ఆదివారం మచ్చ బొల్లారం 133 డివిజన్ కౌకూర్ గ్రామంలో జై భీమ్ సేన ఫైట్ ఫర్ రైట్స్ వారి ఆధ్వర్యంలో 78 వ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జేబీఎస్ కోశాధికారి మేకల రమేష్. సీనియర్ అంబేద్కర్ వాది పేరుపల్లి రాజేష్. డిఎల్ సర్వీస్ ఆర్ వీరన్ కుమార్. తుమ్మల నర్సింగ్ రావు. రావుల నరసింహ మొదలగువారు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని మహనీయులకు పూల మాలాంకరణ చేసి జై భీమ్ నినాదాలతో ఘనంగా నివాళులు అర్పించారు .

**తార్నాక చింతల్ బస్తీలో 212 వారం జ్ఞానమాల**

తార్నాక చింతల్ బస్తీలు గల భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రపంచ మేధావి మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి 212 వ వారం జ్ఞాన పూలమాల వేయడం జరిగింది. కార్యక్రమంలో సుద్దాల సురేష్, రమేష్ లు పాల్గొన్నారు.

# ఉమ్రా నుంచి శంషాబాద్ ఎయిర్పోర్ట్‌కు చేరుకున్న ముస్లిం సోదరులు స్వాగతం పలికిన కుటుంబ సభ్యులు

**రాజేంద్రనగర్ నవభూమి ప్రతినిధి-** 15 పాటు ప్రత్యేక ప్రార్దనలు చేసేందుకు 50 మంది ముస్లింలు ఉమ్రా యాత్రకు బయలుదేరారు . ఈ రోజు ఉదయం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి బయలుదేరిన వారికి కుటుంబ సభ్యులు ఘన విడ్కోలు పలికారు. భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన యాత్రికులు ఈ గ్రూప్ లో ఉన్నారు. యాత్రికుల్లో మొదటిసారి కాకూండా రెండోసారి ఉమ్రా చేసేవారు కూడా ఉన్నారు. ఉమ్రా యాత్ర చెయ్యాలంటే భగవంతుని కృప ఉండాలని అల్ మీజాన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఆఫీస్ మహమ్మద్ ఫయాజ్ అలీ తెలిపారు. 50 మంది ప్రయాణికులతో బయలుదేరిన అయన వారికి ప్రత్యేక ఐడి కార్డులు,భ్యాగులు ఇచ్చారు. తాను యాత్రకు తీసుకెళ్లే వారిని ప్రత్యేకంగా చూసుకుంటానని తెలిపారు.



అఫేస్ మహమ్మద్ ఫయాజ్ అలీ. అల్ మీజాన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్.

# సంక్షేమ పథకాల పంపిణీలో వివక్షత చూపిస్తే పుట్టగతులు ఉండవు

## ■ టిడిపి జిల్లా అధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం

**ఏనుకూరు నవభూమి జూలై 20 :** రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా సంక్షేమ పథకాల పంపిణీలో ప్రజల్లో వివక్షత చూపిస్తే పుట్టగతులు ఉండవని టిడిపి జిల్లా అధ్యక్షుడు వాసిరెడ్డి రామనామం అన్నారు. స్థానిక కమ్మవారి కల్యాణ మండపంలో ఆదివారం స్థానిక సంస్థల ఎన్నికలపై నియోజకవర్గస్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలోని అన్ని మండలాల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామన్నారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. టిడిపి కార్యకర్తలు ఓట్లతో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో గద్దెనెక్కిన తర్వాత సంక్షేమ పథకాలు టిడిపి కార్యకర్తలు రాకుండా మోసం చేస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే సైతం గతంలో టిడిపిలో ఉండి టిడిపి కార్యకర్తలు,నాయకులతో ఉన్న సత్సంబంధాలతోటే నియోజకవర్గంలో గెలిచిన విషయాన్ని ఆయన గుర్తు చేసుకోవాలని తెలిపారు. సంక్షేమ పథకాల పంపిణీలో వివక్షత చూపితే పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి సత్తా చూపిస్తామని తెలిపారు. భవిష్యత్తులో జిల్లా స్థాయితో పాటు రాష్ట్రస్థాయిలో టీడీపీ సత్తా ఏంటో చూపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి ఇన్చార్జి చలపతిరావు, మండల పార్టీఅధ్యక్షుడు జాస్తి జనార్ధన్, నాయకులు తాళ్లూరి అప్పారావు, ఆర్ఎం రామయ్య,ఆర్ఎం వరలక్ష్మి,కొనకంచి రామకృష్ణ, తోట రాధాకృష్ణ,మండెపూడి శ్రీనివాసరావు, తాత సుధాకర్ రావు,కోపల రామారావు,వేముల రమేష్, మాదినేని అశోక్,ఎల్లంపల్లి వేణు,తోట గిరిజ తదితరులు పాల్గొన్నారు

# మేడ్చల్‌లో అంగరంగ వైభవంగా అమ్మవారి బోనాలు







**మేడ్చల్- జూలై 20:(నవభూమి ప్రతినిధి)** అషాడమాసం బోనాల పండుగలో భాగంగా ఆదివారం మేడ్చల్ పట్టణంలోని మెజార్టీ ప్రజలు బోనాల పండుగ నిర్వహించారు. పట్టణంలోని వివిధ కాలనీ ప్రజలు పోచమ్మ, మైసమ్మ, నల్ల పోచమ్మ తదితర గ్రామ దేవతలకు భక్తి శ్రద్ధలతో సిద్ధం చేసుకున్న బోనాలను ఊరేగింపుగా వెళ్లి, సమర్పించారు. ఒడి బియ్యం, దూప, దీప, నైవేద్యాలు సమర్పించి, మొక్కులుతీర్చుకున్నారు. బోనాల పండుగను పురస్కరించుకొని పాత పట్టణం, బాలాజీనగర్, కేఎల్ఆర్, ఏడుగుళ్లు తదితర గ్రామ దేవతల ఆలయాలకు భక్తులు పోటెత్తారు. బోనాలను సాయంత్రం ఊరేగింపుగా తీసుకెళ్లి సమర్పించగా, ఉదయం పూట ప్రత్యేక పూజలు చేశారు. ఆది, సోమవారం రెండు రోజులపాటు బోనాలను ఘనంగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం అర్ధరాత్రి నుండే ఆలయాల వద్ద సందడి నెలకొంది. బోనాల కోసం ఆలయాలను ముస్తాబు చేశారు.అమ్మవార్లకు ఓడి బియ్యం సమర్పణతో బోనాల సందడి ప్రారంభమైంది. ఆదివారం తెల్లవారుజామున నుండి బోనాల సందడి నెలకొంది. ఏ వాడలో చూసినా బోనాల సందడే. డప్పులతో తలలపై బోనాలను తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మేడ్చల్, శామీర్పేట్, తుంకుంట, కొంపల్లి, సుచిత్ర, బహుదూర్ పల్లి, సూరారం, షాపూర్, బౌరంపేట్, ప్రగతి నగర్, బాచుపల్లి ప్రాంతాలలో బోనాల ఉత్సవాల సందడి నెలకొంది. బోనాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు భారీ బందోబస్తును నిర్వహించారు. కేఎల్ఆర్ నగర్ లో వెలిసిన అమ్మవారి దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# జామ్ మస్జిద్ ఎన్నికల్లో అధ్యక్షులుగా అబ్దుల్ అజీజ్





**మేడ్చల్ - జూలై 20:(నవభూమి ప్రతినిధి)** ఘట్కేసర్ పట్టణంలోని జామా మస్జిద్ ఎన్నికలలో అధ్యక్షునిగా అబ్దుల్ అజీజ్ అను బాయ్ ప్రధాన కార్యదర్శిగా కుతుబుద్దీన్ గెలుపొందారు. ఈరోజు జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన అధ్యక్షులు ప్రధాన కార్యదర్శికు జమ మస్జిద్ సభ్యులు వారికి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ప్రధాన కార్యదర్శి నబి . షకీల్ . షాకీర్ జహంగీర్ . ఖలీల్ అయ్యుబ్ నజీర్ ఫరూక్ బాయ్ జమీరుద్దీన్ . సలీం . నబి . అస్లామ్ ఫెరోజ్ . ఖదీర్ . నజీర్. అక్తర్ భాయ్ . షాకెర్ వాజిద్ . అజీమ్ . హనీఫ్ . జావేద్ . గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారికి బోనం సమర్పించిన కార్పొరేటర్ బన్నాల గీత

■ అమ్మవారి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలపై ఉండాలి : కార్పొరేటర్ బన్నాల

**ఉప్పల్ -నవభూమి:** ఆషాడం మాసం బోనాల పండుగను పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ కుటుంబ సమేతంగా బ్యాంక్ కాలనీ అమ్మవారీ ఆలయంలో అమ్మవారికి బోనం సమన్పించారు,అనంతరం గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఆషాడ మాస బోనాల పర్వదినాన్ని పురస్కరించుకొని అమ్మవారికి బోనం సమర్పించడం జరిగిందని తెలుపుతూ అమ్మవారి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలపై ఉండాలని,అదేవిధంగా అమ్మవారి ఆశీస్సులు తెలంగాణ రాష్ట్రం తొలి ముఖ్యమంత్రి కెసిఆర్,మాజీ మంత్రివర్యులు కేటీఆర్,హరీష్ రావు,ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డిపై ఉండాలని కొని ఆడారు. అనంతరం ఆలయ కమిటీ



సభ్యులు కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ని శాలువాతో సత్కరించి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు, ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశం, బాబున్న, సందీప్, భూషణ్, శ్రీనివాస్, మనోజ్, రమేష్,శేఖర్, ప్రదీప్, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ప్రపంచ స్థాయి విద్యావకాశాలపై జేఎన్‌టీయూహెచ్ కీలక ముందడుగు

- ■ విజయవంతమైన అధికారుల జర్మనీ పర్యటన
- ■ ప్రముఖ వర్సిటీలతో కుదుర్చుకున్న ఒప్పందాలు
- ■ విజ్ఞాన మార్పిడి, అధ్యాపకుల శిక్షణ, పాఠ్య ప్రణాళికల్లో నూతన ఆవిష్కరణలపై చర్చలు
- ■ విశ్వవ్యాప్తంగా విద్యార్థులకు నైపుణ్యాలు, పరిశోధన అవగాహన అందించేందుకు కట్టుబడి ఉంది









**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 20:** ఉన్నత విద్యా ప్రమాణాలను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ (జేఎన్‌టీయూహెచ్) ప్రతినిధి బృందం ఇటీవల జర్మనీలో పర్యటించి పలు కీలక ఒప్పందాలు కుదుర్చుకుంది. ఈ పర్యటనలో జేఎన్‌టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ పర్యటనలో భాగంగా నాలెడ్జ్ ఫౌండేషన్ రాయుట్లింగెన్, యూనివర్సిటీ ఆఫ్ కాసెల్తో జేఎన్‌టీయూహెచ్ అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. ఈ ఒప్పందాల ద్వారా డబుల్ డిగ్రీ మాస్టర్స్ ప్రోగ్రామ్‌లు, విద్యార్థుల మార్పిడి కార్యక్రమాలు, సంయుక్త పరిశోధనలతో పాటు ఇతర విద్యా సంబంధిత అంశాలపై సహకారం అందించుకోవడానికి అంగీకారం కుదిరింది. కాసెల్ విశ్వవిద్యాలయంతో కుదిరిన ఒప్పందంపై ప్రొఫెసర్ డాక్టర్ డిర్క్ డాల్హౌస్ సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆఖెన్, స్టైన్‌బీస్, రాయుట్లింగెన్ వంటి ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాలకు చెందిన ప్రముఖ శాస్త్రవేత్తలతో జేఎన్‌టీయూహెచ్ ప్రతినిధులు విద్యా సంబంధిత చర్చలు జరిపారు.

కేవలం విద్యా సంస్థలకే పరిమితం కాకుండా, పరిశ్రమ విద్య అనుసంధానాన్ని బలోపేతం చేసే దిశగా ప్రతినిధి బృందం మెర్సిడెస్ బెంజ్ పరిశ్రమను కూడా సందర్శించింది. ఈ సందర్శనలో విజ్ఞాన మార్పిడి, అధ్యాపకుల శిక్షణ, పాఠ్య ప్రణాళికల్లో నూతన ఆవిష్కరణలపై చర్చలు జరిపారు. జేఎన్‌టీయూహెచ్ ప్రతినిధులు జూలై 21న తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు. జేఎన్‌టీయూహెచ్ ప్రస్తుతం రాయుట్లింగెన్ విశ్వవిద్యాలయంతో ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ బీటెక్ అండ్ ఏంఐటెక్ ప్రోగ్రామ్‌ను, అలాగే యూనివర్సిటీ ఆఫ్ కాసెల్‌తో డబుల్ డిగ్రీ మాస్టర్ ప్రోగ్రామ్ ను అందిస్తోంది. ఈ అంతర్జాతీయ కార్యక్రమాలకు సంబంధించి 2025, 26 విద్యా సంవత్సరానికి ప్రవేశాల నోటిఫికేషన్ విడుదలైనట్లు విశ్వవిద్యాలయం ప్రకటించింది. ఆసక్తి గల విద్యార్థులు మరింత సమాచారం కోసం జేఎన్టీయూ వెబ్‌సైట్‌లను సందర్శించవచ్చున్నారు.

విశ్వవ్యాప్తంగా విద్యార్థులకు నైపుణ్యాలు, పరిశోధన అవగాహన అందించేందుకు జేఎన్‌టీయూహెచ్ కట్టుబడి ఉందని విశ్వవిద్యాలయ అధికారులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# కుత్బుల్లాపూర్‌లో అంగరంగ వైభవంగా అమ్మవారి బోనాలు

- శివసత్తుల శిగాలు- అమ్మవారి బోనాలు - పలహారబండల ఊరేగింపు
- భక్తులను ఆకట్టుకున్న పోతురాజు నృత్యాలు
- నిజాంపేట్ శ్రీ కనక దుర్గా దేవి బోనాల పండుగలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్















**కుత్బుల్లాపూర్ - జూలై 20:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో నిజాంపేట్ ప్రజలు,నాయకుల ప్రత్యేక ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ శ్రీ కనక దుర్గా అమ్మవారి బోనాల పండుగలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు చేశారు.అనంతరం వేదపండితుల ఆశీర్వచనల మధ్య అమ్మవారి ఆశీస్సులు పొందారు.. శివశక్తుల శిగాలు, పోతురాజుల నృత్యాలు విక్షించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూసిఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ఆషాడ మాస బోనాల పండుగకు నియోజకవర్గంలో అన్ని చోట్ల భారీ ఏర్పాట్లు జరిగాయాని కొనియాడారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రజలు భక్తిశ్రద్ధలతో అమ్మవార్లనీ దర్శించుకుని సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.తెలంగాణ ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, నియోజకవర్గంప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఆగంపాండు ముదిరాజ్, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, బుచ్చి రెడ్డి, యువకిరణ్ రెడ్డి, శంకర్ యాదవ్, కోలన్ మహిపాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీకాంత్, రాజశేఖర్, సుధాకర్ 191 అధ్యక్షులు, శ్రీహర్ష, ఉదయ్, మూర్గేష్, భూపాల్ గౌడ్, సుధాకర్ రెడ్డి, పరమేష్, రవీందర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, కిషోర్ రెడ్డితో పాటు భక్తులు, ప్రజలు,తదితరులుపాల్గొన్నారు.ఆషాఢమాస బోనాల పండుగ సందర్భంగా శ్రీశ్రీ పొలం పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ కె.వి.ఆర్ కాలనీలో ఈరోజు ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా శ్రీశ్రీ పొలం పోచమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఈ సందర్భంగా వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి దీవెనలు ప్రతి ఒక్కరిపై తప్పకుండా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు పోలీస్ గోవింద్ రెడ్డి, మల్లేష్, కాలనీ ప్రెసిడెంట్ శ్రీశైలం యాదవ్, కాలనీ సభ్యులు తదితరులుపాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు కాలనీలలో ఘనంగా జరిగిన బోనాల పండుగలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు డివిజన్ పరిధి పార్టీ నాయకులు,ప్రజల ప్రత్యేక ఆహ్వానాల మేరకు మాజీ ఎమ్మెల్యే, పార్టీ కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గంలోని పలు డివిజన్, కాలనీలలో ఘనంగా జరిగిన ఆషాడ మాస బోనాల పండుగలో పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు..అనంతరం వేదంపండితుల ఆశీర్వచనల మధ్య శివశక్తుల శిగాలు, పోతరాజుల నృత్యాలు విక్షించారు..

ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ఆషాడ మాస బోనాల పండుగకు నియోజకవర్గంలో అన్ని చోట్ల భారీ ఏర్పాట్లు జరిగాయాని కొనియాడారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రజలు భక్తిశ్రద్ధలతో అమ్మవార్లనీ దర్శించుకుని సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.. తెలంగాణ ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, నియోజకవర్గంప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, మహిళ నాయకురాలు, కార్యకర్తలు, కాలనీవాసులు, భక్తులతో పాటుతదితరులుపాల్గొన్నారు..లిబోనాల పండుగ సందర్భంగా కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు వివిధ దేవాలయాలను దర్శించుకున్న ..

మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి

ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారంలో గల వివిధ కాలనీలలో వివిధ దేవాలయాలను దర్శించుకున్న మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి . ఈ సందర్భంగా పున్నారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకలో న్నారు ఈ కార్యక్రమంలో వివిధ కాలనీ కమిటీల సభ్యులతోపాటు ప్రజలు మరియు మరలింగ , పవన్ , హర్భజన్ సంజీవ్, అన్వర్ మిత్రులు పాల్గొనడం .బోనాల పండుగ సందర్బంగాలి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి రంగారెడ్డి నగర్ లో బోనాల పండుగ సందర్బంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి 128 చింతల్ డివిజన్ పరిధి వివేకానంద నగర్ లో బోనాల పండుగ సందర్బంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి129 సూరారం డివిజన్ పరిధి సాయిబాబా నగర్ లో బోనాల పండుగ సందర్బంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి130 సుభాష్ నగర్ డివిజన్ పరిధి సూరారం కాలనీ,భవాని నగర్,రాజీవ్ గృహకల్ప,60 గజాలలో బోనాల పండుగ సందర్బంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి వెంకటేశ్వర నగర్, వాజపేయి నగర్, సంజీవయ్య నగర్,గణేష్ నగర్ మరియు చింతల్ సుదర్శన్ రెడ్డి నగర్ లలో బోనాల పండుగ సందర్బంగా ఆలయాల కమిటీల సభ్యుల ఆహ్వానం మేరకు విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి132 జీడిమెట్ల డివిజన్ పరిధి కుత్బుల్లాపూర్ గ్రామం మూడు గుళ్ళ జీడిమెట్ల గ్రామం,కృష్ణ నగర్ లలో బోనాల పండుగ సందర్బంగా ఆలయాల కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.బోనాల పండుగ సందర్భంగా,కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జగద్గిరిగుట్ట, రంగారెడ్డి నగర్, గణేష్ నగర్,వెంకటేశ్వర నగర్, కుత్బుల్లాపూర్ గ్రామం తదితర ప్రాంతాలలో ఆలయ కమిటీ వారు మరియు సంక్షేమ సంఘం వారి యొక్క ఆహ్వానం మేరకు, ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు,

కె.యం.ప్రతాప్ విచ్చేసి అమ్మవార్లను దర్శించుకుని,ప్రత్యేక పూజా కార్యక్రమాలనునిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ, గ్రామదేవతలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరినీ చల్లగా చూడాలని, ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలిగించాలని వేడుకున్నానన్నారు.ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం వారు, ఆలయ కమిటీ వారు పాల్గొన్నారు.నిజాంపేట్ గ్రామంలోని బోనాల పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి నిజాంపేట్ లో వెలసినటువంటి వివిధ గ్రామదేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నిజాంపేట ఎల్లవేళలా సుభిక్షంగా ఉండాలని ఈ ప్రాంత ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తల తూగాలని అమ్మవారిని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో కె ఎస్ ఆర్ గారి అభిమానులు, భక్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా వివిధ ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో పాల్గొన్నరు. దుండిగల్ బిఆర్ ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా వివిధ ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న రు. దుండిగల్ మున్సిపల్ బిఆర్ఎస్ నాయకులు శం భీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## కారంచేడు సంఘటనలు పునరావృతం కాకుండా

# బడుగు బలహీన వర్గాలు ఓ తాటి పైకి రావాలి

**మేడ్చల్ - జూలై 20:(నవభూమి ప్రతినిధి)** కారంచేడు సంఘటన జరిగి 40 సంవత్సరములు గడుస్తున సందర్భంగా, అలాంటి సంఘటనలు పునరావృతం అవకుండా బడుగు బలహీన అట్టడుగు వర్గాలు ఒక తాటిపైకి రావాలి మీసాల అరుణ్ కుమార్ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలు తీసుకెళ్లడానికి 223వవారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ రోజు ముఖ్యఅతిథిగా చల్లాపురం నారాయణ నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం, ఘట్కేసర్ విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. చల్లాపురం నారాయణ మాట్లాడుతూ ఈరోజు కారంచెడు మరణకాండ జరిగి 40 సంవత్సరములు గడుస్తున సందర్భంగా ఆ మృతవీరులకి నివాళులు అర్పించడం జరిగింది. ఆ మరణకాండలో మరణించిన తేలా మోషే, తేల ముత్తాయ, తేల యెహెూషవా, దుడ్డు వందనం, దుడ్డు రమేష్, దుడ్డు అబ్రహం, దుడ్డు అలిసమ్మ గార్ల పోరాట స్ఫూర్తిని, పోరాట పటిమను ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఆ పోరాటానికి స్ఫూర్తినిచ్చింది డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గారే అని తెలియజేసారు, ఆ మహనీయుడు బౌతికంగా మనతో పాటు లేకపోవచు కానీ భారత రాజ్యంగా రూపములో ఎప్పుడు బడుగు బలహీన వర్గాలకు తొడుగ నిడగా ఉంటారు అని తెలియజేసారు.కారంచేడు మారణకాండకు నేటితో 40 ఏళ్లు గడుస్తున సందర్భంగా ఆ మృతవీరులకు పూలమాల వేసి నివాళులు అర్పించరు. ఈ సందర్భంగా డి.భరత్ కారంచెడు మరణకాండ గురుంచి సవివరంగా వివరించారు. 17 జూలై 1985 నాడు అగ్రకుల అహంకారం కట్టెలు తెంచుకుంది, దళిత వాడ పై దండయాత్ర చేసింది. రాజకీయంగా, సామాజికంగా కులం పోషిస్తున్న పాత్రను, ముఖ్యంగా దళితుల స్థితిగతులను చర్చనీయాంశంగా మార్చిన ఘటన కారంచేడు. హరిత విప్లవం సాగిన ప్రాంతాల్లో దాని వల్ల బలపడిన శూద్ర అగ్రకులాలు దళితుల మీద సాగించిన దాడిగా దీనికి సామాజిక క్రమంలో ప్రాధాన్యముందని విశ్లేషకులు భావిస్తారు. తెలుగు నేల మీద జరిగిన ప్రధాన దాడులు కారంచేడు, చుండూరు. రెంటిలోనూ పారిన నెత్తుటికి నీటి పారుదల కాల్వలు సాక్ష్యంగా ఉండడం సామాజిక పరిణామంలో కీలకమైన అంశంగా చూడాల్సి ఉంటుంది. జూలై 17 నాటి దాడికి ముందే గ్రామంలో మాలలపై దాడి జరిగింది. దాంతో వారు చీరాల వెళ్లిపోయారు. ఎరుకల మీద దాడి చేశారు. వారు కూడా ఊరు వదిలిపోయారు. ఇక మిగిలింది మాదిగలు, వారిని చాలా సార్లు వేధించారు. చివరకు క్రిస్మస్ నాడు కొత్త బట్టలు కట్టుకుంటే కూడా సహించలేకపోయారు. అన్నింటికీ పరాకాష్ఠగా జూలై 17 నాడు చెరువు గట్టున మున్నంగి సువార్తమ్మ, వికలాంగుడైన చంద్రయ్య తాగునీటి చెరువులో వ్యర్థాలను కలపడాన్ని ప్రశ్నించడం సహించలేకపోయారు. చెర్నకోల్ దాడిని బిందె అడ్డుపెట్టి సువార్తమ్మ అడ్డుకోవడంతో ముఖ్యమంత్రి వియ్యంకుడి ఊరిలోనూ మాదిగలు ఎదురుతిరుగుతున్నారని తల్లడిల్లిపోయారు. దాంతో నాలుగైదు గ్రామాల వాళ్లు కలిసి దగ్గుబాటి చెంచురామయ్య ఇంట్లో మీటింగ్ పెట్టుకుని ప్రణాళికా బద్ధంగా దాడి చేశారు. కత్తులు, బరిసెలు, గండ్రగొడ్డళ్లు సహా మారణాయుధాలు పట్టుకుని తెగబడ్డారు, వెంటాడి వేటాడారు. ఒక్కొక్కరి ఒంట్లో 140 పోట్లు కూడా పొడిచారంటే ఎంత దుర్మార్గమో ఆలోచించండి అంటూ వివరించారు నాటి ఉద్యమ నాయకులు కత్తి పద్మారావు. ఆమరణ దీక్షకు పూనుకున్న తేళ్ల జడ్సన్ వంటి వారు స్ఫూర్తిదాయకంగా నిలిచారు. అనేక సామాజిక పోరాటాలకు కారంచేడు స్ఫూర్తిగా నిలిచింది. ప్రభుత్వ నుంచి ఎటువంటి



పరిహారం తీసుకోకుండా 15 ఎకరాల భూమి కొని బాధితులకు అందించారు. దాని కొనుగోలులో అనేక మంది చేయూత అందించారు. చివరకు ప్రభుత్వం సంపూర్ణ ప్యాకేజీ అందించే వరకూ పోరాడి సాధించారు. ఆ క్రమంలోనే ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కూడా రూపొందించుకోగలిగాం అని పద్మారావు చెప్పారు. ఎన్టీఆర్ ప్రభుత్వం దిగిరావడానికి మహిళల పోరాటమే మూలం, జూలై 17 నాటి ఘటనల తర్వాత వరుసగా ఉద్యమాల వేడి రాజుకుంది, ఘటనపై దేశమంతా ఆందోళనలు మిన్నంటాయి. వివిధ సంఘాలు ఐక్యంగా ఉద్యమాలకు దిగారు, అందులో భాగంగా దళిత మహాసభను ఏర్పాటు చేశారు. కత్తి పద్మారావు నేతృత్వంలో ఏర్పడిన ఐక్య పోరాట కూటమిలో వివిధ సంఘాలు భాగస్వాములయ్యారు. చీరాలలో సెప్టెంబర్ 1న చీరాలలో జరిగిన బహిరంగ సభతో మరింత ఉద్ధృతమయ్యింది. సెప్టెంబర్ 10న బంద్ కూడా జరిగింది, మధ్యలో రాస్తారోకోలు, రైల్ రోకోలు వంటి రూపాల్లో నిరసనలు సాగించారు. అక్టోబర్ 6న విజయవాడలో బహిరంగసభ జరుగుతుండగా లాఠీచార్జ్ కూడా జరిగింది. సభలో ప్రసంగిస్తుండగా కత్తి పద్మారావుని వ్యాస్ సారధ్యంలోని పోలీసులు అరెస్ట్ చేసి, అడ్డుకున్న అనేక మందిపై తీవ్రంగా లాఠీఛార్జ్ కి చేశారు. ఆ తర్వాత అక్టోబర్ 27న మహిళలు హైదరాబాద్ కేంద్రంగా సాగించిన పోరాటం అందరి దృష్టిని ఆకర్షించింది. ముఖ్యంగా నాటి సీఎం ఎన్టీఆర్ ఇంటిని ముట్టడించి, ఆయన బయటకు వచ్చి నిరసనకారుల డిమాండ్లపై స్పందించే వరకూ కదిలేది లేదంటూ 600 మంది మహిళలు బైఠాయించడం పెద్ద సంచలనంగా మారింది. అప్పటికే విజయవాడలో లాఠీ దెబ్బలు తిన్నప్పటికీ మహిళలు మాత్రం ముందుకు కదిలారు. వారి చైతన్య స్ఫూర్తితో నేరుగా అసెంబ్లీ వద్ద సీఎంని అడ్డుకోవాలని అనుకున్నప్పటికీ సమాచారం అందుకుని సీఎం ఎన్టీఆర్ అబిడ్స్ లోని తన ఇంటికే వెళ్లిపోయారు. దాంతో మేము కూడా అక్కడికే వెళ్లి ఇంటి ముందు బైటాయించారు. గంటల కొద్దీ గడుస్తోంది. పోలీసులు మమ్మల్ని బెదిరించినా వెనక్కి తగ్గలేదు, చివరకు సీఎంతో చర్చల కోసం అంటూ బొజ్జా తారకం సహా కొందరు మహిళలను ఇంట్లోకి తీసుకెళ్లారు. లోపల కాదు, బయట ప్రజల్లోకి రావాలని పట్టుబట్టి ఆయన రోడ్డు మీదకు వచ్చేలా చేసారు. రెండు గంటల పాటు ఘెరావ్ చేసి 28 డిమాండ్లకు ఆయన అంగీకారం తెలుపుతూ సంతకాలు చేసేలా చేసారు. చివరకు ఎస్ ఆర్ శంకరన్ ఆధ్వర్యంలో హామీలన్నీ అమలయ్యేందుకు చర్యలు తీసుకోవాలని పెట్టిన డిమాండ్ కూడా ఎన్టీఆర్ అంగీకరించాల్సి వచ్చింది. దగ్గుబాటి చెంచురామయ్య 1989లో హత్యకు గురయ్యారు. తామే హత్య



చేసినట్టు, కారంచేడు ఘటనకు బాధ్యుడిగా, ఆ దాడికి ప్రతీకారంగా హత్య చేసినట్టు పీపుల్స్ వార్ ప్రకటించింది. ఈ కేసులో ఐదుగురికి మరణి శిక్ష విధిస్తూ 1994లోనే గుంటూరు సెషన్స్ కోర్ట్ తీర్పు చెప్పింది. ఆ తర్వాత కొందరికి క్షమాభిక్ష లభించింది. మీడియా సహకారం బాధితులు కులం, మతం వంటి విబేధాలను పక్కనపెట్టి ఒక్కటిగా ముందుకు కదిలితే ఉద్యమాలు ఎలాంటి ఫలితాలు సాధిస్తాయన్నది కారంచేడు నిరూపించిందన అని తెలియజేసారు. బాధితులకు న్యాయం జరిగేందుకు శంకరన్ కృషి హైదరాబాద్ లో సీఎం ఇంటిని మహిళలు ముట్టడించిన సమయంలో ఇచ్చిన పునరావాస ప్యాకేజీ అమలు బాధ్యతను సీనియర్ అధికారి ఎస్. ఆర్ శంకరన్కు అప్పగించారు. ఆయన ఆధ్వర్యంలోనే 1986 ఫిబ్రవరి 16న చీరాల ఐఎల్ టీడీని ఆనుకుని విజయనగర్ కాలనీకి శంకుస్థాపన జరిగింది.ఇక బాధిత కుటుంబాల్లో అర్హులకు ఉద్యోగాలు, రెండు ఎకరాల భూమి, అందరికీ ఇళ్ల నిర్మాణం, ఉపాధి కోసం స్వయం కృషి సంస్థ ఏర్పాటు వంటి హామీలన్నీ అమలులో శంకరన్ బృందం చొరవ బాధితులకు ఉపయోగపడింది. ప్రధాన నిందితుడికి జీవిత ఖైదు ఈ కేసులో ఒంగోలు ట్రయల్ కోర్టు 159 మందికి జీవిత ఖైదు విధించింది. కానీ దాన్ని ఏపీ హైకోర్టు కొట్టివేయడంతో చివరకు 1998 అక్టోబర్లో సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ దాఖలు చేశారు. సరిగ్గా పదేళ్లకు అంటే 2008 డిసెంబర్ 19న, సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. అప్పటికే పలువురు నిందితులు మరణించడంతో ఇక మిగిలిన వారిలో ప్రధాన నిందితుడు అంజయ్యకు జీవిత ఖైదు, మరో 29 మందికి మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఆ మరణకాండలో మరణించిన తేలా మోషే, తేల ముత్తాయ, తేల యెహెూషవా, దుడ్డు వందనం, దుడ్డు రమేష్, దుడ్డు అబ్రహం, దుడ్డు అలిసమ్మ గార్ల పోరాట స్ఫూర్తిని, పోరాట పటిమను ముందుకు తీసుకువెళ్లాలని నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ఎం.అరుణ్ కుమార్. ఈ రోజు సూక్తి లలిత్ చెప్పారు : జీవితం సుదీర్ఘంగా కాకుండా గొప్పగా ఉండాలి అని అంబేద్కర్ గారి మాటలు గుర్తుచేశారు.

ఈ కార్యక్రమం లో కట్కూరి నర్సింగరావు (అధ్యక్షుడు, గంగపుత్ర సంఘం, ఘట్కేసర్ మున్సిపాలిటీ), తోక బాలయ్య, బండారి రాందాస్ (అధ్యక్షుడు, అంబేద్కర్ యువజన సంఘం, ఇ డబ్ల్యూ ఎస్ కాలనీ), మీసాల రాజేష్ కుమార్, ఎస్ కె పార్టీ, కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ అంజయ్య, బాలనగరం గణేష్ గౌడ్, కృష్ణం రాజు, లలిత్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే సమాజ మార్పు సాధ్యమవుతుంది

## ■ బామ్ సెఫ్ నల్ల శ్రీధర్

**కొత్తగూడెం జులై 20 నవభూమి ప్రతినిధి:** చదువుతోనే సమాజ మార్పు సాధ్యమవుతుందని, బామ్ సెఫ్ నేషనల్ క్యాడర్, తెలంగాణ ఇంచార్జ్ నల్ల శ్రీధర్ అన్నారు. ఆదివారం రామవరంలోని ఎస్సిబి నగర్ మోడర్న్ ఇక్రా స్కూల్లో జరిగిన బామ్ సెఫ్ క్యాడర్ క్యాంపులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చరిత్రలో ఏం జరిగింది, జరుగుతుంది, జరగబోతుంది అనే విషయాల పైన అవగాహనను పెంచుకోవాలన్నారు. చరిత్ర, సమాజం ఎడల మిడిమిడి జ్ఞానం చాలా నష్ట దాయకమని తెలిపారు. విద్య లేకపోతే, విజ్ఞానం లేకుండాపోతోంది, విజ్ఞానం లేకపోతే నైతికత లేకుండా పోతుంది, నైతికత లేకపోతే ఐక్యత లేకుండా పోతుందన్నారు. భారతదేశ సామాజిక ఉద్యమకారులైన వారిని నిత్యం మననం చేసుకోవాలన్నారు. బిర్సా ముండ ఆధ్వర్యంలో 17వ శతాబ్దంలోనే మాభూమి మాదేనంటూ, స్వాతంత్ర ఉద్యమం నడిపి విముక్తి కోసం పోరాటం చేసిన ఘనత మనకి ఉందన్నారు. కేరళలో నారాయణ గురు ప్రజలందరినీ గుడులకు అనుమతించాలని ఉద్యమించడమే కాకుండా, వందలాది గుడులను నిర్మించి విద్య నేర్పించారని తెలిపారు. 1902లోనే మొదటిసారి 50 శాతం రిజర్వేషన్లను అమలు చేసిన సాహు




మహారాజ్ ఆదర్శనీయుడన్నారు. మద్రాస్ లో పెరియార్ ఇ.వి.రామసామి నేతృత్వంలోనే అందరికీ సమానత్వాన్ని అమలు చేశారన్నారు. రాష్ట్ర పిత జ్యోతిబా పూలే ఆధ్వర్యంలో 200 సంవత్సరాల క్రితమే బాలికలకు పాఠశాలలు నిర్మించి విద్యను అందించారని వెల్లడించారు. వీరందరికీ ఆదర్శమైన గౌతమ బుద్ధుడు మానవతా విలువలను, మనిషి జీవన విధానాన్ని, నైతిక విలువలను బోధించడమే కాకుండా, ప్రపంచ మొట్టమొదటి సామాజిక విప్లవకారుడుగా పేరుగాంచి అభివృద్ధికర సమాజానికి బాటలు వేశారన్నారు. బుద్ధిజాన్ని ఎల్లలు దాటించిన సామ్రాట్ అశోక అడుగుజాడల్లో నడిచిన డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్, గౌతమ బుద్ధున్నీ, రాష్ట్ర పిత పూలేని గురువులుగా ప్రకటించుకొని, ప్రపంచ విద్యావంతుడుగా పేరుగాంచి, అందరికీ సమానత్వాన్ని పంచే రాజ్యాంగాన్ని మనకి అందించారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరి ఇంట్లో రాజ్యాంగం ఉండాలని శ్రీధర్ అన్నారు. కాగా



క్యాడర్ క్యాంపకు ముందు మొక్కల వెంకటయ్య, మొక్కల రాజశేఖర్, మొక్కల ప్రేమికుడు చిరంజీవి ఆఫాన్, సంతోష్ కుమార్లు అతిథులకు మొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం క్యాంప్ కు గుర్తుగా బాసిత్ నేతృత్వంలో సుగుణారావు, ఎస్ వెంకటేశ్వర్లు, గోనె శ్రీకాంత్, బాలశౌరి, మల్లెల రామనాథం, కొండ పెద్దన్న, శివ, నబీ సాహెబ్, పర్వీన్, వేంకటముత్యం, కృష్ణయ్య, ఛత్రునాయక్, ప్రసాద్ లు స్కూల్లో మొక్కలను నాటారు.